ప్రజాశక్తి

బుధవారం 19 ఏప్రిల్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

కమీషన్ ఏజెంట్ల రెన్యువల్‌కు కమీషన్

- భారీగా వసూళ్లు-వివాదంలో పాలక మండలి
- మంత్రికి తెలియకుండానే మిర్చి యార్డులో నిర్ణయాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో కమీషన్ ఏజెంట్ల లెసెన్సుల రెన్యువల్‌లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. రైతుల నుంచి మిర్చి కొనుగోలు చేసి ఎగుమతి దారులకు విక్రయిస్తే ఏజెంట్లకు రెండు శాతం కమీషన్ లభిస్తుంది. ఇందుకోసం యార్డులో మొత్తం 1060 మంది కమీషన్ ఏజెంట్లు ఉన్నారు. ఐదేళ్ల కాలపరిమితికి లైసెన్సులు ఇస్తారు. ఏటా రూ.6 వేల కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగే మిర్చి యార్డులో కమీషన్ ఏజెంట్ల పాత్ర కీలకంగా ఉంది. ఒకే వ్యాపారి ఐదేళ్ల తరువాత మళ్లీ కొనసాగాలంటే లైసెన్సు రెన్యువల్ చేయించుకోవాలి. ప్రభుత్వ అనుమతి లేకుండానే రెన్యువల్స్ చేస్తున్నారు. సాక్షాత్తు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి తెలియకుండానే కొంత మంది ఉన్నతాధికారుల మౌఖిక అనుమతితో లైసెన్సులు రెన్యువల్ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో వ్యాపారుల నుంచి అధికారులు, పాలకవర్గంలోని కీలక వ్యక్తులకు ముడుపులు తీసుకుంటున్నట్టు తెలిసింది. ఇందుకోసం కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ద్వారా ఎవరికి ఎంత ఇవ్వాలనే అంశంపై మధ్యవర్తుల ద్వారా కథ నడిపించారు. ఒక్కో లైసెన్సుకు కనిష్టంగా రూ.60 వేలు, గరిష్టంగా రూ.2 లక్షల వసూలు చేసినట్టు తెలిసింది.



రైతులకు పెట్టుబడి పెట్టడం, రైతుల పేరున వ్యాపార లావాదేవీలు జరిపి కమీషన్లు తీసుకోవడం, ఇందులో అధికారులకు పాలక వర్గానికి ఎంతో కొంత ముట్టచెప్పడం చాలా కాలంగా ఆనవాయితీగా వస్తోంది. యార్డులో జీరో బిజినెస్ కూడా కొనేళ్లుగా కొనసాగుతోంది. ఐదేళ్ల కాలపరమితి పూర్తయిన కమీషన్ ఏజెంట్లు దాదాపు 550 మంది ఉండగా ఇటీవల 390 మందికి లైసెన్సులు రెన్యువల్ చేశారు. ఒక లైసెన్సు దారుడు తాను వ్యాపారం చేయలేని ప్రకటిస్తే కొత్త వ్యక్తికి లైసెన్సు ఇవ్వడానికి అదనంగా కొంత సొమ్ము వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా యార్డులో కొంత మంది మధ్యవర్తులు రంగ ప్రవేశం చేసి ఒక్కొ లైసెన్సుదారుడు నుంచి భారీగా వసూలు చేసినట్టు తెలిసింది. ఇందుకోసం సాంకేతిక, న్యాయపరమైన సమస్యలు రాకుండా సంబంధిత వ్యాపారి కోర్టును ఆశ్రయించే విధంగా అధికారులే సూచనలు, సలహాలు ఇస్తున్నారు. పేరు మార్పుతో 170 మందికి లైసెన్సుల రెన్యువల్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం లైసెన్సుల ప్రక్రియ యార్డు చైర్మన్, కార్యదర్శి సంతకాలతోనే జరుగుతున్నట్టు తెలిసింది. కొత్త పాలక వర్గం నియమించే లోగా తాత్కాలిక చైర్మన్ హయాంలోనే జరుగుతున్న ఈ ప్రక్రియపై అనేక విమర్శలు వస్తున్నాయి.

నిబంధనల ప్రకారం రెన్యూవల్ : యార్డు చైర్మన్

కమీషన్ ఏజెంట్లకు నిర్ధేశిత గడువులోగా లైసెన్సు రెన్యువల్ చేయకపోతే వారికి బ్యాంకుల్లో 2 శాతం టిడిఎస్ చెల్లించాల్సి వస్తుందని అందువల్ల సకాలంలో నిబంధనలు ప్రకారమే చేశామని యార్డు చైర్మన్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. సొమ్ములు వసూలు విషయం తన దృష్టికి రాలేదని, అర్హులైన లైసెన్సు దారులు వస్తే నిబంధనల ప్రకారం రెన్యూవల్ చేస్తామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పారిశుధ్య కార్మికురాలిని పరామర్శిస్తున్న యూనియన్ నాయకులు

సమస్యలు చెబితే వేధింపులా..?

- 45వ డివిజన్ కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

పారిశుధ్య కార్మికురాలు కనపర్తి విమల ఆత్మహత్యాయత్నానికి కారణమైన గుంటూరు నగరపాలక సంస్థ 45వ డివిజన్ కార్పొరేటర్ ఎక్కలూరి మారుతి కోటిలింగారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విమలను మున్సిపల్ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల్ని ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని సిఎం ఒకవైపు చెబుతుంటే... సమస్యలు ఉన్నాయని చెప్పిన మున్సిపల్ కార్మికురాలిపై కక్ష సాధింపుతో విధుల నుంచి తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. తనను అకారణంగా పనిలో నుంచి తొలగించినందున తిరిగి పనిలో పెట్టుకోవాలని

▶ 2లో



ఇళ్లు, దుకాణాలు కూల్చివేత

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో శశి ధరణి స్వీట్ తయారీ కేంద్రంతోపాటు మరో రెండు ఇళ్లను మంగళవారం కూల్చివేశారు. వైసిపి నాయకులే ఇందుకు కారణమని బాధితులు కామ వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, స్వీట్ షాప్ యజమాని పసుపులేటి శివశంకర్లు వాపోయారు. అధికారులతో సంబంధం లేకుండా వైసిపి పట్టణ అధ్యక్షులు పిఎస్ ఖాన్ ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన 150 మంది ముక్కుమడి దాడి చేశారని, ఇళ్లు, దుకాణాలను కూల్చారని చెప్పారు. అడ్డుకునేందుకు వెళ్లిన కుటుంబీకులపైనా దాడి చేశారన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అండతోనే ఇదంతా జరిగిందని, కోర్టు వివాదంలో ఉన్న స్థలాన్ని సైతం స్థలాలు అయినా కబ్జా చేశారని బాధితులు చెబుతున్నారు. దాడిలో రూ.25 లక్షలను నష్టపోయామని, వీరిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోతున్నారు. కూల్చివేత సందర్భంలో పోలీసులు అక్కడే ఉండి ప్రేక్షకపాత్ర పోషించారని, ఈ దారుణాలపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.

బంగారం కోసం మళ్లీ ఆందోళన

రెంటపాళ్ల యూనియన్ బ్యాంక్‌ను మూసేసి వెళ్లిపోయిన సిబ్బంది

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బంగారం అంశంలో యూనియన్ బ్యాంక్ ఎదుట బాధిత రైతులు, ఖాతాదార్లు మరోసారి ఆందోళన చేశారు. మండలంలోని రెంటపాళ్ల యూనియన్ బ్యాంకు బ్రాంచిలో 43 మంది రైతులు తనఖా పెట్టిన 3.5 కిలోల బంగారాన్ని అప్పటి అప్రైజర్, మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ కలిసి మాయం చేసిన విషయం తెలిసిందే. ఇది జనవరిలో వెలుగు చూడగా బాధితులు ఇప్పటికే పలుమార్లు బ్యాంకు వద్ద ఆందోళన చేయడంతోపాటు బ్యాంకునూ ముట్టడించారు. మాయమైన బంగారానికి సరిపడా నగదును 40 రోజుల్లో చెల్లిస్తామని ఉన్నతాధికారులు ఆయా సందర్భాల్లో లిఖిత పూర్వక హామీనిచ్చారు. నగదుతో పాటు 9 శాతం మేకింగ్ చార్జీలు 3 శాతం జీఎస్టీనీ చెల్లిస్తామని, నగదు చెల్లించే రోజును బంగారం ధరను ప్రామాణికంగా తీసుకుంటామని ఫిబ్రవరి 13న లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారు. అయితే గడువు పూర్తయినా నగదు చెల్లించకుండా బ్యాంకు అధికారులు కాలయాపన చేస్తుండడంతో విసిగిపోయిన బాధితులు మంగళవారం ఉదయం 10.30 గంటల తర్వాత మరోసారి ఆందోళనకు పూనుకున్నారు. బ్యాంకులో రుణంగా తాము తీసుకున్న డబ్బునంతా చెల్లిస్తామని, తమ బంగారాన్ని తమకివ్వాలని మేనేజర్‌ను డిమాండ్ చేశారు. వెంటనే ఉన్నతాధికారులకు మేనేజర్ నాగేశ్వరరావు సమాచారం ఇచ్చి వారి సూచనల మేరకు బ్యాంకును మూసేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంలో రైతులతో మాట్లాడుతూ బ్యాంకు బోర్డు సమావేశం జగకపోవటం వల్ల నగదు చెల్లింపు జాప్యమైందని, వారంలో సమావేశం జరుగుతుందని, అప్పుడు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.





వెండి అంచులు నాటికలో సన్నివేశం

తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభం

2లో

పత్తి వ్యాపారి కిడ్నాప్

2లో

నాలుగు పట్టణాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలు

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధవారం సాయంత్రం) : 6.29

సహరీ (గురువారం ఉదయం) : 4.32

పత్తి వ్యాపారి కిడ్నాప్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి: గుంటూరు కృష్ణమూర్తి స్పిన్నింగ్ మిల్స్ అధినేత మిట్టపల్లి శివకుమార్‌ను కొంతమంది వ్యాపారులు కిడ్నాప్ చేసినట్టు మంగళవారం అరండల్‌పేటలో కేసు నమోదైంది. శివకుమార్ ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. తాను గతంలో వ్యాపారం నిమిత్తం కొంతమంది దగ్గర నుంచి పత్తిని కొనుగోలు చేయగా ఆ పత్తి క్వాలిటీ తక్కువ ఉండటం వలన తాను కొనుగోలు చేసిన రేటు కంటే చాలా తక్కువ రేటుకు అమ్మడం వలన సుమారు రూ.40 కోట్ల వరకు నష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. సంబంధిత వ్యాపారులకు ఇవ్వాల్సిన సొమ్ము పూర్తిగా ఇవ్వకపోవడం వల్ల వారు సోమవారం మధ్యాహ్నం తననుగుంటూరు ఎల్‌విఆర్ క్లబ్ వద్ద కిడ్నాప్ చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. మిట్టపల్లి శివకుమార్ కొరిటెపాడు ఎల్‌విఆర్ క్లబ్ వద్ద ఉండగా అక్కడికి గుండా సుబ్బారావు, దొండేపు మురళి, చింతా మల్లికార్జున్‌రెడ్డి, పత్తి మల్లికార్జునరావు, నాగేశ్వరరావు, కోటా రాము, సాంబశివరావు, దలవాయి శ్రీను మరి కొంతమంది వ్యక్తులతో కలిసివచ్చి శివకుమార్ మెడపై కత్తి పెట్టి తమకు రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని లేకుంటే చంపుతామని బెదిరించగా అందుకు భయపడిన శివకుమార్ వారు తెచ్చిన ఖాళీ బాండ్లపై కాగితాలపై సంతకాలు చేసిన తరువాత, అక్కడి నుంచి బయలుదేరి తన కారులో ఇంటికి వెళ్ళగా ఇంతలోనే పై తెలిపిన వ్యక్తులందరూ ఫిర్యాదు ఇంటి వద్దకు వచ్చి తన భార్యను బెదిరించి ఫిర్యాది చేత సంతకాలు చేపించుకున్న ఖాళీ బాండ్లు పేపర్లపై షఉరిటీ సంతకాలుగా తన భార్యతో కూడా సంతకాలు చేయించుకుని డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించి వెళ్లిపోయినట్లు శివకుమార్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. అరండల్‌పేట సిఐ రామానాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గాజుల పద్మజ

తెలుగు రాష్ట్రాల ఆహ్వా నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్: శ్రీలావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ తెలుగు రాష్ట్రాల సప్తమ ఆహ్వాన నాటిక పోటీలు మంగళవారం రాత్రి వరగానిలోని చల్లా నాగరాజు కళా ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. అనంతపురం లలిత కళా పరిషత్ అధ్యక్షులు గాజులు పద్మజ జ్యోతి ప్రజ్వలన ప్రదర్శనలను ప్రారంభించారు. తొలిగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి 'వెండి అంచులు' నాటికను ప్రదర్శించారు. ఆస్తులు, డబ్బులు నేపథ్యంలో వయసు సంబంధం లేకుండా చేసే పెళ్లిళ్ల వలన జరిగే అనర్థాలను నాటిక ద్వారా ప్రదర్శించారు. రెండవ నాటికిగా 'మృత్యుపత్రం', మూడవ నాటికగా కళాంజలి హైదరాబాద్ వారి 'రైతేరాజు'ను ప్రదర్శించారు. తొలుత గాజుల పద్మజకు పరస్కారాన్ని ప్రదానం చేసిన నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య పరిషత్ నిర్వాహకులు ముత్తవరపు సురేష్‌బాబు, స్థానిక పరిషత్ గౌరవ అధ్యక్షులు మద్దన రాఘవయ్య, అధ్యక్షులు పోపూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, సినీ రచయిత చెరుకూరి సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో వాగ్దేవి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-నరసరావుపేట: స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బెంగుళూరుకు చెందిన మెడి అసిస్ట్ కంపెనీ ఎన్విరాన్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 56 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధి హెచ్ ఆర్ రౌండ్, బృంద చర్చలతో పాటు వ్రాత పరీక్షలలో ప్రతిభ కనబరిచిన 56 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం శిక్షణా కాలంలో 2.20 లక్షలు కంపెనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ లు కాట్ల రామకోటేశ్వరవు, రాయల శ్రీనివాసరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, ఎం. కోటేశ్వరరావు, ఎస్.సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇ.కృష్ణ కిషోర్ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కలశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు.

నాలుగు పట్టణాల్లో మురుగునీటి శుద్ధికేంద్రాలు

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి - నరసరావుపేట

మున్సిపల్ పట్టణ కేంద్రాల్లో మురుగు నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పల్నాడు జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన మాచర్ల, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, వినుకొండ పట్టణాల్లో కేంద్రాల ఏర్పాటును వేగవంతం చేసినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి వై.శ్రీలక్ష్మి మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కాగా పల్నాడు కలెక్టరేట్ నుండి ఎల్.శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినుకొండ, పిడుగురాళ్లలో ప్రభుత్వ భూమిని గుర్తించామని, వినుకొండలో శంకుస్థాపన చేయగా, పిడుగురాళ్లలో ప్రభుత్వ భూమిని స్వచ్ఛంద్ర కార్పోరేషన్‌కు అప్పగించామని చెప్పారు. మాచర్లలో 5 ఎకరాలు, సత్తెనపల్లి పట్టణంలో 4 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించామని, కొద్దిరోజుల్లో పరిపాలన అనుమతులు పూర్తిచేసి నివేదికను పంపుతామని తెలిపారు. సమావేశంలో జెసి శ్యామ్‌ప్రసాద్, డిఆర్‌ఒ వినాయకం, ఆయా మున్సిపాల్టీల కమిషనర్లు పాల్గొన్నారు.



సమీక్షలో అధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్

'మ్యాజిక్ నేర్చకుందాం' బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి : మ్యాజిక్ నేర్చుకుందాం రండి బ్రోచర్‌ను తాడేపల్లి బాలోత్సవం ఉపాధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు మంగళవారం తాడేపల్లి పట్టణంలోని మున్సిపల్ జోనల్ కార్యాలయం సమీపంలోని రవీంద్రభారతి హైస్కూల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో మే 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగే సమ్మర్ క్యాంప్ మ్యాజిక్ నేర్చుకుందాం రండి కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ మ్యాజిక్ రంగం ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రఖ్యాత ఇంద్రజాలికులు క్రాంతికార్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్ ఇందుకు వేదిక కానుందన్నారు. మే 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు మాత్రమే మ్యాజిక్ శిక్షణా తరగతులు ఉంటాయని వివరించారు. పాల్గొనే విద్యార్థులు ముందుగా తమ పేర్లు 6301217365, 9866029486 నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు. మ్యాజిక్ శిక్షణ పొందగోరే విద్యార్థులు రూ.1 వెయ్యి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకు తగిన మెటీరియల్ విద్యార్థులకు అందజేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులే సమయానికి తీసుకొచ్చి తీసుకెళ్లాలని అన్నారు. మ్యాజిక్ నేర్చుకోవడం ద్వారా శాస్త్రీయ దృక్పథం అలవడుతుందన్నారు. మెదడు చురుగ్గా పని చేస్తుందన్నారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వివరించారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కార్యదర్శి కె.శ్రీలక్ష్మి, రవీంద్ర భారతి హైస్కూల్, ప్రతిభ హైస్కూల్, హిందు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె ఖమ్మర్ హుస్సేన్, లక్ష్మీప్రసాద్, శ్రీనివాసరెడ్డి, బాలోత్సవం నిర్వాహకులు బిట్రా రామారావు పాల్గొన్నారు.

నేడు మ్యాజిక్ షో పై డెమో

కుంచనపల్లి అరవింద హైస్కూల్లో మ్యాజిక్ షో పై ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు క్రాంతికార్ ఆధ్వర్యంలో బుధవారం డెమో నిర్వహిస్తున్నట్లు అరవింద హైస్కూల్ ప్రిన్సిపల్ బి.ఇంద్రాణి తెలిపారు. ఉదయం 10 గంటలకు డెమో ప్రారంభమవుతుందని చెప్పారు.

నెహ్రూ నికేతన్‌లో కాన్వొకేషన్

ప్రజాశక్తి-తెనాలి : విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కాన్వొకేషన్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక బోస్-రోడ్డులోని నెహ్రూ నికేతన్‌లో మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి అధ్యక్షతన నిర్వహించిన కాన్వొకేషన్‌లో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్నమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతనోత్సహాన్ని నింపుతాయన్నారు. మురళీకాంత్ మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి యాక్టివ్ బేస్డ్ విద్యావిదానానికి పూర్థిస్థాయిలో ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. బుల్లితెర నటి, జానకి కలగనలేదు ఫేమ్ త్రినయని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా విదానంపై ప్రశంసలజల్లు కురింపించారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి డిజిటల్ తరగతుల ద్వారా విద్యావిదానంలో మార్పుకు శ్రీకారం చుడతామన్నారు. యూనివర్సిటీ స్నాతకోత్సవం రీతిలో జరిగిన కార్యక్రమం విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నెహ్రూ నికేతన్ వ్యవస్థాపకులు డి.ఎస్ ప్రకాశరావు, డి.ఆర్ లక్ష్మీప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివశంకర్ , నటి త్రినయని

పారిశుధ్య కార్మికురాలు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు తమకు రావడం లేదని చెప్పినందుకు నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికురాలు కనపర్తి విమల ను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటన కలకలం రేపింది. ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుని సంక్షేమ పథకాలు అందని వారికి అందించాలని సిఎం జగన్ ఆదేశాలు ఇవ్వగా ఇందుకు భిన్నంగా కార్పొరేషన్ అధికారులు వ్యవహరించారు. కార్పొరేటర్ యక్కలూరి మారుతీ కోటి రెడ్డి సూచనలతో మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆదేశాలతో 15 రోజుల క్రితం విమలను ఉద్యోగం నుంచి అధికారులు తొలగించారు. ఈవిషయాన్ని ఎంత మంది మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో మనస్తాపంతో ఆమె సోమవారం ఆత్మహత్యప్రయత్నం చేసింది. వైసిపి నాయకుల చర్యలను పలు రాజకీయపార్టీలు ఖండించాయి. సిపిఐ నగర కార్యదర్శి మల్యాద్రి, జనసేన నాయకులు నేరెళ్ల సురేష్, మార్కండేయులు,ఆళ్ల హరి తదితరులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. వైసిపి నిరంకుశపాలనకు అద్దంపడుతుందని వారు ఆరోపించారు. తెలుగు మహిళ నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, కె.శిరీష ప్రభుత్వ చర్యలను ఖండించారు.



కార్మికురాలిని పరామర్శిస్తున్న ఎంహెచ్ఒ డాక్టర్ భానుప్రకాష్, తదితరులు

ఆమెకు వెంటనే ఉద్యోగం ఇవ్వకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళన చేస్తామన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి సమక్షంలో ఆమె ప్రశ్నించినందుకు కార్పొరేటర్ మేయర్‌పై వత్తిడి చేసి ఉద్యోగం తొలగింపచేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కనపర్తి విమల ను ఎమ్మెల్యే మద్దాల గిరి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి సూపరింటెండెంట్ ప్రభావతి ని అడిగి తెలుసు కున్నారు. బాదితురాలికి అన్ని విధాల వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆయన సంబంధిత వైద్యులను కోరారు. ఈ సందర్భంగా మీడియా తో మద్దాల గిరి మాట్లాడుతూ విధుల్లో నుంచి తొలగించారంటు తన వద్దకు వచ్చినప్పుడు సమస్యను పరిష్కరిస్తానని చెప్పాన్నారు. బాధితురాలు క్షనీకావేశంలో నిద్రమాత్రలు మింగారని ఆయన తెలిపారు. ఆమె విధుల్లోకి ఎప్పుడు వచ్చిన తిరిగి తీసుకోవాల్సింది గా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఆలాగే కార్పొరేటర్లు నిమ్మల రాము, బూసి రాజలత తదితరులుకూడా విమలను పరామర్శించారు.

సమస్యలు చెబితే వేధింపులా..?

(మొదటి పేజీ తరువాయి)

కనపర్తి విమల చెప్పులు అరిగేలా కార్పొరేటర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే ఆఫీసుకు తిరిగినా వారు కనికరించలేదన్నారు. పక్షవాతంతో 8 ఏళ్లుగా మంచానికే పరిమితమైన భర్త, కుమారుడు చదువు, కుటుంబ నిర్వహణ భారమైందని మనస్థాపంతో కార్మికురాలు ఆత్మహత్యాయత్నం చేసినట్లు చెప్పారు. దళితురాలు అయిన కనపర్తి విమల ఆత్మహత్యాయత్నానికి కారకులైన కార్పొరేటర్ మారుతి కోటిలింగారెడ్డిపై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. వెంటనే విమలను పనిలోకి తీసుకోవాలని నగర కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ జిఎంసి పరిధిలో పారిశుధ్య కార్మికులపై వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధుల వేధింపులు పెరిగాయన్నారు.

కనపర్తి విమల ఆత్మహత్యాయత్నం మొదటిది కాదని, చిన్నచిన్న కారణాలతో మున్సిపల్ శానిటేషన్ అధికారులు కార్మికులను రోజుల తరబడి పనిలో నిలుపుదల చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇబ్బందులకు గురవుతున్న కార్మికులకు సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం అండగా ఉంటుందని, వారి తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బాధితురాలిని పరామర్శించిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి ఎస్.జ్యోతిబసు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంగమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, నగర కోశాధికారి షేక్ ఖాసింవలి, నాయకులు షేక్ ఖాసీంషహీద్, ఎం.కిరణ్, రూపస్, సుధీర్ ఉన్నారు.

విమలను పరామర్శించిన ప్రజారోగ్య అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆత్మహత్యాయత్నం చేసి, జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న జిఎంసి ప్రజారోగ్య కార్మికురాలు విమలను నగర కమిషనర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ భానుప్రకాష్, ఇతర అధికారులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంహెచ్ఒ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికురాలు విమల ఆత్మహత్యాయత్నం చేయటం బాధాకరమని, తనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల్ని కోరామన్నారు. కార్మికులు తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి, అందుకు కమిషనర్ ప్రతి గురువారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు. విమల ఆరోగ్యం మెరుగవ్వగానే తన విధులకు హాజరు కావచ్చని తెలియజేశామన్నారు. వారిలో ఎస్.ఎస్. సోమశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, విమలను పరామర్శించారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న డిఎస్‌పి స్రవంతిరాయ్

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

ప్రజాశక్తి -తెనాలి

ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలిగించే ఏ చర్యను ఉపేక్షించమని డిఎస్‌పి స్రవంతి రాయ్ హెచ్చరించారు. పట్టణంలో రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో మంగళవారం రాత్రి ఆమె పర్యటించారు. ట్రాఫిక్‌ను పరిశీలించారు. వివిధ రకాల వ్యాపారులు రోడ్లపై చెక్క బల్ల బండ్లు, బుట్టలు, చిన్న చిన్న స్థావరాలతో అక్కడక్కడ అడ్డంకిగా ఉండటానికి గమనించారు. ఈ సందర్భంగా ఆ వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని, నిబంధనలు వ్యతిరేకించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట పట్టణ ఒన్ టౌన్ సిఐ కె.చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్‌ఐ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.



దర్గాలో ప్రార్ధనలు నిర్వహిస్తున్న ఇఓ షేక్ ముఫ్తార్‌భాష,తదితరులు

రేపు దర్గా ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి-పెదకాకాని

స్థానిక పెదకాకాని దర్గా ఉరుసు సంధల్, 535ఉరుసు మహోత్సవం ఈ నెల 20న గురువారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు దర్గా ఇఓ షేక్ ముఫ్తార్ భాష మంగళవారం తెలిపారు. గురువారం సాయంత్రం 5గంటలకు చాందిని అలంకరణ, రాత్రి 10గంటలకు బాబూ వారి గంధం, గుర్రాముపై ఊరేగింపు బయలుదేరాతాయన్నారు.,21వతేది శుక్రవారం సాయంత్రం 3గంటలకు సందర్శకులకు గంధము పంచుట, సలామి ప్రార్ధన నిర్వహిస్తారని చెప్పారు. 22వ తేదిన శనివారం ఉదయం ప్రసాదాలు అందిస్తారని చెప్పారు. సాయంత్రం 5గంటలకు మీలాద్ ఉంటుందన్నారు. నార్త్ డిఎస్‌పి దర్గాను సందర్శించి రక్షణ పర్యవేక్షణ పనులకు మార్గదర్శకాలు ఇచ్చారని తెలిపారు.

జీవో 21ని రద్దు చేయాలి : సిఐటియు



మాట్లాడుతున్న నన్నపనేని శివాజీ, ఎస్ఎస్ చెంగయ్య

ప్రజాశక్తి- మంగళగిరి

మోటారు వాహనాల చట్ట సవరణ జిఓ నెంబర్ 21ను వెంటనే రద్దుచేయాలని ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని టిప్పర్ల బజారు సిఐటియు కార్యాలయంలో లక్ష్మీనరసింహ టాటా మ్యాజిక్ యూనియన్ మహాసభ కొండలు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన శివాజీ, చెంగయ్యలు మాట్లాడుతూ మోటార్ వాహనాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ మొత్తంలో పెంచిన ఫీజులు, పెనాల్టీలు పెట్రోల్, డీజిల్ ,గ్యాస్, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, 15 ఏళ్ల దాటిన వాహనాలను తుక్కు కింద మార్చాలని ప్రతిపాదన ఉపసమరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతులు పండించిన పంటలు, పండ్లు కూరగాయలు, మత్స్య ఉత్పత్తులు , నిత్యావసర సరుకులు ప్రయాణికులను చేరవేసే మోటారు వాహన రంగాన్ని ప్రభుత్వం నీరుగారుస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నూతన చట్టాల వల్ల ఉపాధి కోలిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఇప్పటికే మోటార్ వాహనాలపై టోల్ టాక్సులు, రోడ్ టాక్సులు, అధిక పెనాల్టీలు, గ్రీన్ టాక్స్ పెరిగాయన్నారు. ఇప్పుడు 15ఏళ్లు దాటిని వాహనాలను తీసివేయాలనే ప్రతిపాదన వలన దేశంలో రెండు కోట్లకు పైగా రావణా కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్ట సవరణ జిఓ నెంబర్ 21ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గట్టెం నవీన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రామకృష్ణ. ఉపాధ్యక్షులు ఎస్‌కె.సత్తార్, కోశాధికారి ఆర్ హనుమంతురావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎఎన్‌యులో ఇంటిగ్రేటెడ్ లా కోర్సులకు ఆమోదం



మాట్లాడుతున్న వీసీ పి. రాజశేఖర్,తదితరులు

ప్రజాశక్తి-ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నూతన కోర్సుల ఏర్పాటుకు మంగళవారం జరిగిన అకాడమిక్ సేనేట్ సమావేశంలో ఆమోదం లభించింది. వర్సిటీలో మంగళవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ అధ్యక్షతన విశ్వవిద్యాలయంలో 86వ అకడమిక్ సెనేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ 2023-2024 వార్షిక విద్యా సంవత్సర విద్యావిషయక నివేదికలను సమర్పించారు. విశ్వ విద్యాలయంలో నూతనంగా ప్రవేశపెట్టబోతున్న పలు కోర్సుల వివిరాలను, ఆవశ్యకతను గురించి విద్యార్థుల భవిష్య ప్రయోజనాల గురించి తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ విశ్వ విద్యాలయం రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయం తీసుకోబోతున్న పలు నిర్ణయాలను తెలిపారు. విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విధ్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేలా కొత్త కోర్సులు ప్రవేశ పెట్టబోతున్నామని తెలిపారు. విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి 2023-24 విద్యా సంవత్సర వార్షిక బడ్జెట్ నివేదికను సెనేట్ ముందు ఉంచగా సెనేట్ ఆమోదం తెలిపింది.సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. గంగాధర రావు 2021-22 వార్షిక విద్యా నివేదికను సెనేట్ ముందు ఉంచారు. రిపోర్టును సభ్యులు ఆమోదించారు. నూతన కోర్సులను ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బిబిఎ ఎల్ఎల్‌బి, బిఎఎల్.ఎల్.బి హానర్స్ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు. అయితే 'లా' కోర్సుల ఏర్పాటుకు సంబంధించిన విధి విధానాల రూపకల్పనకు పూర్తి వివరాలను, పూర్తి అనుమతులను పొందిన తర్వాత ఈ కోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతులు ఆచార్య బాల మోహన్ దాస్,ఆచార్య వైఆర్.హర గోపాల్ రెడ్డి,పాలక మండలి సభ్యులు,ప్రిన్సిపాల్ ఆచార్య ఈదర శ్రీనివాసరెడ్డి,డీన్లు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు కో ఆర్డినేటర్లు సెనేట్ సభ్యులు పాల్గొన్నారు.



వారోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పెట్రోల్ బంక్‌లో అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ :స్థానిక పట్టణంలోని బాపట్ల రోడ్డులోగల విశాఖ హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని మాపక సిబ్బంది ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డెమో చేసి పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రాధికారి కే. ప్రసాద్ రావు , అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

మసీదులకు 'సంగం' ఉత్పత్తులు పంపిణీ



ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ : పట్టణంలోని 17 మసీదులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉప వాసదీక్షలు ఆచరించే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ సందర్భంగా సంగం ఉత్పత్తులైన 2500 స్వీట్స్, 2500 లాస్సీ ప్యాకెట్లను మంగళవారం 17 మసీదులకు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తరపున అందజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, బాజీ సాహెబ్, మహమ్మద్ గౌస్, శిలార్ బాషా, కరీముల్లా బాజీ, రఫీ, నూర్ ఖాన్, జామ పండు ఆయా మసీదుల పెద్దలు, దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	122,641
మిర్చి ఎగుమతి :	125,733
మిర్చి నిల్వ :	95,184

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9000 - 23000
నెం.5	12500 -21000
273	10000 - 21000
341	10500 - 25000
4884	12000 - 20000
నాన్ ఎసి	
తేజ	9000 - 22000
బడిగి	9000 - 25500
దేవనూరు డీలక్స్	11000 - 21000
తాలుకాయలు	6000 - 13000



కన్నెగంటి హనుమంతు చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పిస్తున్న సర్పంచ్ తదితరులు

ఘనంగా కన్నెగంటి హనుమంతు జయంతి

ప్రజాశక్తి - రెంటచింతల

స్వాతంత్ర్య సమరయోధుడు, పల్నాటి పుల్లరి పోరాట యోధుడు కన్నెగంటి హనుమంతు 138 జయంతి వేడుకలను మండల కేంద్రమైన రెంటచింతలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు పూలమాలలేసి నివాళులర్పించారు. 1902లో రెంటచింతలను సందర్శించిన అమెరికన్ రోమన్ క్యాథలిక్ బిషప్‌కు కన్నెగంటి హనుమంతు పులి చర్మాన్ని బహుకరించినట్లు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో లూధుమర్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎపిఆర్‌జెసి, పాలీసెట్‌కు ఉచితంగా శిక్షణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పండరిపురంలోని ఏలూరి సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో పాలీసెట్, ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యు.సిద్ధు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా తరగతులు నిర్వహిస్తామని, ప్రతిరోజూ బోధించిన అంశాలపై అదేరోజు పరీక్ష ఉంటుందని, ప్రతి బుధవారం ఆన్‌లైన్ ద్వారానూ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. తరగతులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6305470718, 868876905, 939278958 ఫోన్ నంబర్లను సంప్రదించాని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న శివానందన్‌కుమార్

టయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టును సందర్శించిన కెఆర్ఎంబి చైర్మన్

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జున సాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టును కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ శివానందన్ కుమార్ మంగళవారం పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. పవర్ హౌస్, సామర్థ్యం, 20 కస్టు గేట్లు ద్వారా ఎన్ని లక్షల క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేశారు, డ్రాఫ్ట్ ట్యూబు, టర్బైన్ ఫ్లాటు, జనరేట్ ఫ్లోర్, తదితర అంశాల గురించి అడిగారు. గతనెల 31 వరకూ విద్యుత్ ఉత్పత్తి ఎంత చేసిందీ తెలుసుకున్నారు. కార్యక్రమంలో టైల్‌పాండ్ ఎస్ఈ వెంకటరమణ, ఇఇలు శ్రీకాంత్, నాగరాజు, రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ అధికారులైన ఇఇ మల్లికార్జున, డిఈ పరమేశ్వర్ పాల్గొన్నారు.



చిలకలూరిపేటలో ప్రచారం ప్రారంభం సందర్భంలో సిపిఎం, సిపిఐ నాయకులు



పిడుగురాళ్ల పట్టణంలో ప్రచారం చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజల బాగుకంటే కార్పొరేట్ల లాభాలకే బిజెపి ప్రాధాన్యం

సిపిఎం, సిపిఐ ప్రచారభేరీలో నాయకులు - పట్టణాలు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచార యాత్ర

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపటానికి ప్రతి ఒక్కరూ కలసిరావాలని సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, పి.రామారావు కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరిలో భాగంగా మంగళవారం చిలకలూరిపేట మండలంలోని మురికిపూడి, తాతపూడి, రాజాపేట, బొప్పూడి, పోతవరం, మద్దిరాల, యడవల్లి, కట్టుబడివారిపాలెం, కావూరు, వేలూరు, దండమూడి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల బాగు కంటే కార్పొరేట్ల లాభాలే బిజెపికి ప్రధానమయ్యాయని, దేశ సంపద మొత్తాన్నీ అదాని, అంబాని, ఇతర కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎయిర్‌పోర్టులు, ఓడ రేవులు, గడులు, అడవులు, పరిశ్రమలతోపాటు చివరికి దేశానికి అన్నంపెట్టే వ్యవసాయాన్నీ కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని దుయ్యబట్టారు. మోడీ అండదండలతో అదాని ఏ విధంగా ప్రపంచస్థాయి కుబేరుడయ్యాడో బట్టబయలైందని, దీనిపై విచారణకు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూన్నా మోడీ అంగీకరించడం లేదని అన్నారు. ఆరోపించారు. మరోవైపు ప్రజలపై విపరీతమైన ధరల భారం మోపుతున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలంతా ఈ దుర్మార్గ విధానాలపై కేంద్రాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. లేకుంటే దేశం చీకటిమయం అవుతుందని ఆందోళన వెలిబుచ్చారు. భిన్న మతాలు, సంస్కృతులున్న మన దేశంలో మతోన్మాదాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ రెచ్చగొడుతున్నారని, ప్రజల మధ్య విద్వేషాన్ని రగిలిస్తున్నాయని, ఈ విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇది ప్రతి పౌరుని బాధ్యతన్నారు. ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేశారు. విల్సన్, వి.కోట నాయక్, సుభాష్, సిహెచ్.నాగేశ్వరరావు, సుభాని, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పిడుగురాళ్ల

పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ప్రచారం నిర్వహించగా ప్రచార భేరిని సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, జె.కృష్ణానాయక్ ప్రారంభించారు. సుందరయ్య కాలనీ, జగ్జీవన్‌రామ్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, రసూల్‌పేటలో ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా అనేక సమస్యలను స్థానికులు ప్రచార బృందం దృష్టికి తెచ్చారు. ఇళ్ల పట్టాలు లేవని, సిసి రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం కల్పించాలని సుందరయ్య కాలనీ వాసులు కోరారు. విద్యుత్ బిల్లులు, అధికంగా వస్తున్నాయని, ఇంటిపన్నూ అంతే ఉందని అన్నారు. జగ్జీవన్‌రామ్ కాలనీకి చెందిన వారు రేషన్ బియ్యం ఇచ్చే వాహనం తమ ప్రాంతానికి రావడం లేదని, పింఛన్ల కోసం జానపాడుకు వెళ్లాల్సి వస్తోందని, పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే తండా స్కూలుకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. పాడైన వాటర్ ట్యాంక్‌ను పునర్‌నిర్మించాలని, డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని డ్రైవర్స్ కాలనీ వాసులు కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వినాశనకర విధానాలను వివరించారు. వాటి వల్ల ప్రజలపై పడుతున్న భారాలను తెలిపారు. వీటిని తిప్పికొట్టడానికి సాగే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, ఆంజనేయులు, ఎం.వెంకయ్య, ఐ.తులసమ్మ, సారధి, షేక్ హుస్సేన్, హసీనా, అమీనా పాల్గొన్నారు



నరసరావుపేట పట్టణంలో చేపట్టిన ప్రచారంలో వి.వెంకట్ తదితరులు

ప్రజాశక్తి - నరసరావుపేట

మోడీ హటావో దేశ్‌కి బచావో ప్రచారభేరి పిలుపులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని 1వ వార్డులో ప్రచారం చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి వి.వెంకట్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుండి పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, సామాన్యులు భరించే స్థాయిలో ఇవి లేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదల మరింత పేదలయ్యారని, ప్రజల్లో ఆర్థిక అంతరాలు ఎక్కువయ్యాయని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడం ద్వారా రైతులను పొలాల నుండి తరిమీయడానికి పూనుకున్నారని, కార్మికుల హక్కులను హరించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తెలిచ్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని, బిజెపిని గద్దె దింపడానికి సాగే పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో శీను, హర్ష, రాజు, సుబ్బు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు ఇబ్బంది పెట్టిన వారే రేపు సెల్యూట్ చేస్తారు

ప్రజాశక్తి - మాచర్ల :ప్రజలు అండగా ఉన్న నాయకుడికి డబ్బు, అధికార యంత్రాంగం అవసరం లేదని, రానున్న ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపు తథ్యమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు పట్టణ శివారు గోపాలపురం సమీపంలోని పొలాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి శ్రేణులు, అభిమానుల కోలాహలం మధ్య భారీ కేక్‌ను బ్రహ్మారెడ్డి కట్ చేశారు. ముఖ్యఅతిధిగా హాజరైన యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన బ్రహ్మారెడ్డికి ఎదురు దెబ్బలు తగిలినా ప్రజాభిమానం మెండుగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన విజయానికి ఇప్పుడు వచ్చిన ప్రజలే నిదర్శనమని చెప్పారు. ఈ వేడుకలను అడ్డుకోవడానికి పోలీసులు యత్నించినా ప్రజాబలం వల్ల అడ్డుకోలేకపోయారని అన్నారు. ఇప్పుడు ఇబ్బంది పెట్టిన అధికారులతోనే ఎన్నికల తర్వాత సెట్యూల్ చేయిస్తానన్నారు. డబ్బు గురించి ఆలోచించొద్దని, 20 వేల మెజార్టీతో బ్రహ్మారెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొదరులపైనా యరపతినేని విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే సోదరుడు రూ.వేల కోట్లను అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఏకగ్రీవాల పేరుతో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిల నుండి రూ.లక్షలు దండుకున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు ఒకలా, ఆ తర్వాత మరోలా మాట్లాడటం పిన్నెల్లి సోదరులకు బాగా అలవాటన్నారు. సరస్వతి భూముల కేసుల విషయంలో ఇరుక్కున్న పిన్నెల్లి సోదరులు తనని ఎన్నిసార్లు బతిమాలారో గుర్తు చేసుకోవాలన్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వరికపూడిశెల ఎత్తిపోతల పథకం ద్వారా పొలాల్లోకి నీరు వచ్చాకే ఓట్లు అడుగుతానని గత ఎన్నికల్లో చెప్పిన ఎమ్మెల్యే ఆ మాట మీద నిలబడతారా? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు ధారునాయక్, దుర్గారావు, శివారెడ్డి, ఆంజయ్య, రాము, శ్రీను, జానకి రామయ్య, రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● జూలకంటి బ్రహ్మారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో యరపతినేని శ్రీనివాసరావు



మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ :విజయపురిసౌత్‌లో టిడిపి నాయకులు కేక్‌ను కట్ చేశారు. ఆ పార్టీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎరిపల్లి వెంకటేశ్వర్లు, ఎ.కోటయ్య, ఎం.అప్పలరాజు, సిహెచ్.అప్పలరాజు, అప్పారావు యూత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు 5
బుధవారం 19 ఏప్రిల్ 2023

జాతీయోద్యమ వారసత్వాన్ని నిలబెట్టాలి

తాడేపల్లిలో ప్రచారభేరీని ప్రారంభించిన సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు



మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

నేడు దేశంలో నెలకొన్ని పరిస్థితుల నేపథ్యంలో జాతీయోద్యమ వారసత్వాన్ని నిలబెట్టాల్సిన అవసర ముందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. జాతీయోద్యమంలో ఏ పాత్ర లేనటువంటి బ్రిటీష్ వారిని క్షమాభిక్ష కోరిన బిజెపి, ఆర్ఎస్ఎస్‌ను గద్దె దించాలని ఆయన కోరారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారభేరి కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశాన్ని మతం పేరుతో విభజించి, అల్లర్లు సృష్టించి ప్రజల మధ్య తగవులు పెట్టడానికి ఆర్ఎస్ఎస్ డైరెక్షన్‌లో బిజెపి యాక్షన్ చేస్తుందని విమర్శించారు. అనేక జాతులు, కులాలు, మతాలు ఉన్న భారతదేశంలో హిందువులు తప్ప మిగిలిన వారు ఉండటానికి వీల్లేదని బిజెపి చేస్తున్న ఎత్తుగడను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. మత ఘర్షణలు సృష్టించడమే బిజెపి పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. భారతదేశంలో తమకు క్రైస్తవులు, ముస్లిములు, కమ్యూనిస్టులు శత్రువులని ఆర్ఎస్ఎస్ తన పాంచజన్య పుస్తకంలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ధరల పెంపుదలకు బిజెపి కారణమని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా సాధించిన ప్రత్యేక హోదా, విభజన హామీలు ఏమీ అమలు చేయడంలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం చేస్తున్నా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు నోరుమెదపడంలేదని విమర్శించారు. బిజెపిని ఓడిస్తేనే ఈ దేశానికి రక్ష అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్, పట్టణ కార్యదర్శులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, ఎస్.ముత్యాల రావు, డివి భాస్కరరెడ్డి, కే.యేషయ్య, ఎం.దుర్గారావు, గోపిరెడ్డి, ఎస్‌కె బాష, కొట్టె ప్రభాకరరావు, వేముల వెంకన్న, కె.మేరి, లక్ష్మి, బి.రామారావు, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, వెంకటయ్య, ఎం.డాంగే, ఎం.రామారావు, యు.శివ పాల్గొన్నారు.



ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపియం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో సిపి యం, సిపిఐ ఆధ్వర్యంలో బి జె పి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరిగింది. కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లెకృష్ణ, సిపిఐ నుండి సింగంశెట్టి రవి కిషోర్, నల్లపు బాబురావు పాల్గొన్నారు.



ప్రత్యేకహోదాపై నోరుమెదపని బిజెపి

ప్రజాశక్తి -మంగళగిరి : మంగళగిరిలో సిపిఎం, సిపిఐ ప్రచార భేరీని మంగళవారం పాత మంగళగిరి సీపీఐ స్థూపం దగ్గర నుంచి ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరావు, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడారు. రాష్ట్రంలో కూడా ప్రత్యేక హోదా 5 సంవత్సరాలు ఇస్తాను అంటే కాదు పది సంవత్సరాలు కావాలని బిజెపి ఆనాడు పార్లమెంట్ సాక్షిగా వాగ్దానం చేసింది కానీ ఈనాటికీ ప్రత్యేక హోదా ఇవ్వడానికి వాళ్లు ముందుకు రాలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్షాల నాయకులు కానీ ఎవరు కూడా బిజెపిని గట్టిగా మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ఇటువంటి బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ఉన్నటువంటి ఆర్థిక రంగం ప్రజానీకం యావత్తు కుప్పకూలిపోయే పరిస్థితి వస్తుందన్నారు. 23, 24, 25, 26, 17, వార్డులలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, పంతగాని మరియదాసు, హరి ప్రసాద్, గంజి పట్టాభి, సిపిఎం నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ చేంగయ్య, సిపిఎం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, కమలాకర్, చలపతిరావు, జెట శివ భావన్నారాయణ తదితరులుపాల్గొన్నారు.



తెనాలిలో



పెదనందిపాడులో

ప్రజాశక్తి - తెనాలి: కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు పేదలకు భారంగా పరిణమిస్తున్నాయని సిపిఎం నాయకులు ములకా శివ సాంబి రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార యాత్ర మంగళవారం పట్టణంలో కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, పాశం వెంకటేశ్, పల్నాటి నాగరాజు, రవితేజ, బి రాజేష్ తదితరులు పాల్గొన్నారున్నాయణ తదితరులు పాల్గొన్నారు .

ప్రజాశక్తి - పెదనందిపాడు : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పెదనందిపాడులో మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల పాలనలో పేద మధ్యతరగతివర్గాల పై తీవ్రభారాలు మోపారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొత్త శివ నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు పి భువనేశ్వరి, కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, పఠాన్ సలీం, చెన్నుపాటి సురేంద్రతదితరులు పాల్గొన్నారు.



గుంటూరు సభలో మాట్లాడుతున్న సిపియం నగర కార్యదర్శి కె నళినీకాంత్

ప్రజావ్యతిరేకి బిజెపిని తరిమి కొట్టండి

ప్రజాశక్తి-గుంటూరు :దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచి పెడ్తున్న బిజెపిని అధికారం నుండి తరిమి కొట్టాలని సిపియం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచార భేరిలో భాగంగా స్థానిక శారదా కాలనీ ఆర్చి సెంటర్‌లో సిపిఐ నాయకులు శశి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు సామాన్యులు భరించలేనంతగా పెరిగాయన్నారు. వందే భారత్ రైళ్ళు తీసుకువచ్చి, సామాన్య ప్రజలు ప్రయాణం చేస్తున్న ప్యాసింజర్ రైళ్ళు రద్దు చేశారన్నారు. శోభ యాత్రల పేరుతో దేశంలో పలు చోట్ల బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు దాడులు చేయడం దుర్మార్గం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీలకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతుంటే వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కిమ్మనకుండా బిజెపికి దాసోహం అంటున్నాయని విమర్శించారు. సభలో సిపియం నగర కార్యదర్శి వర్గసభ్యులు కె. శ్రీనివాసరావు, సిపిఐ నగర కార్యదర్శి మల్యాద్రి, సిపిఎం నాయకులు షేక్.ఖాసిం షహీద్, జి శంకరరావు, టి.రాధ, యం.కిరణ్, దీప్తి మనోజా, సిపిఐ నాయకులు దండు రవి, వెంకటేశ్వర రెడ్డి, వలి తదితరలు పాల్గొన్నారు.

బిజెపిని సాగనంపేందుకు ఐక్యం కావాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :పేదల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అందరూ ఐక్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకునేందుకు సిపిఐ సిపిఎం పార్టీలు చేపట్టిన ప్రచార భేరీ యాత్ర పొన్నూరు పట్టణంలో మంగళవారం స్థానిక ఐలాండ్ సెంటర్ నుండి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దుర్మార్గపు వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిపిఎం నాయకులు దండా లక్ష్మీ నారాయణ మాట్లాడుతు ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రైవేటు పరం చేయటం ద్వారా అదాని అంబానీలకు దోచిపెడుతున్నారని పేదల సంక్షేమ వారికి పట్టలేదని ఆయన దుయ్యబట్టారు. మోడీని గద్ది దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు పట్టణ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, ఆరేటి సురేష్, సుబ్బారావు, రెంటాల కుమారి, మహిళా సమైక్య నాయకులు సుగుణ, సిపిఎం నాయకులు నిమ్మకూరు రమేష్, రామ బ్రహ్మాచారి పాల్గొన్నారు.



పొన్నూరులో



ప్రసాద్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న వై నేతాజీ తదితరులు

సిపిఎం నేత మిక్కిలి ప్రసాద్ కన్నుమూత

ప్రజాశక్తి - పొన్నూరురూరల్

సిపిఎం సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మిక్కిలి ప్రసాద్ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో కన్నుమూశారు. మిక్కిలి ప్రసాద్ (86) సిపిఎం బాపట్ల డివిజన్ కమిటీ సభ్యులుగా, పొన్నూరు మండల కమిటీ సభ్యులుగా, మాచవరం గ్రామం శాఖ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగా సుదీర్ఘకాలం పనిచేశారు. మాచవరం గ్రామంలో పేదలకు సాగుభూమి సాధించే దానిలో కీలకమైన భూమిక పోషించారు. మంగళవారం పొన్నూరులో మిక్కిలి ప్రసాద్ అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ముందుగా ప్రసాద్ భౌతికకాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. నేతాజీ, ఈమని అప్పారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ, బి.లక్ష్మణరావు, నాయకులు యన్. శివాజీ, ప్రభుదాసు, సిఐటియు మండల కార్యదర్శి యన్.రమేష్ బాబు, రైతు సంఘం నాయకులు కోటేశ్వరరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.నేతాజీ మాట్లాడుతూ ఎన్ని ఆటుపోట్లు వచ్చినా ఎర్రజెండాను వదిలిపెట్టకుండా తుది శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాడిన ప్రసాద్ ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు :సిపియం నాయకుడు మిక్కిలి ప్రసాద్ మృతికి పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు సంతాపం తెలిపారు. ఈ మేరకు రామారావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిక్కిలి ప్రసాద్ పొన్నూరు మండలం మాచవరం గ్రామంలో శాఖ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా పనిచేశారన్నారు. గతంలో గ్రామంలో బలమైన ప్రజా పునాది కల్గిన శాఖ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారన్నారు. ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

జిల్లాలో నేడు గృహ నిర్మాణ శాఖ మంత్రి పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు :రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ నేడు గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9గంటలకు విజయవాడ నుండి బయలుదేరి 10 గంటలకు గుంటూరు కలెక్టరేట్‌కు చేరుకుంటారు. 10.15 నుండి 11.45 వరకు కలక్టరేట్‌లో హౌసింగ్, రెవెన్యూ, డ్వామా, పంచాయితీరాజ్, రూరల్ వాటర్ సప్లయ్ తదితర శాఖల అధికారులతో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గం.లకు బయలుదేరి పేరేచర్ల లేఔట్ చేరుకొని అక్కడ ఇళ్ళ నిర్మాణాలను తనిఖీ చేస్తారు. ఆతర్వాత మధ్యాహ్నం 12.45కు నర్సరావుపేట వెళతారు.

త్వరలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి కమిటీ

ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు దేవాదాయశాఖ ఉప కమిషనర్ ఈ.చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. నూతన కమిటీ నియామకానికి సంబంధించిన ధరఖాస్తులకు ఆహ్వానం పలుకుతూ ఆన్‌లైన్‌లో మే 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. ఆలయంలో నెలకొన్న పలు వివాదాలను పరిష్కరించిన తరువాత కమిటీ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేలు మద్దాలి గిరి, ముస్తాఫా, మేయర్‌కావటి మనోహర్ నాయుడు, ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించి కమిటీ ఏర్పాటుకు ఒప్పించినట్లు తెలిపారు. 2014 లో కోర్టు స్టే తెచ్చుకున్న మేడా సాంబశివరావు, తాజాగా స్టే తెచ్చుకున్న దేవరశెట్టి చిన్నిలతో ప్రత్యేకంగా మాట్లాడి వివాదానికి చక్కని ముగింపు పలికారు. అంతే కాక వారిద్దరితో కోర్టులో కేసులు విత్‌డ్రా చేయించడంతో నూతన కమిటి ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వెంకటేశ్వర అగ్రో సర్వీస్ పెట్రోల్ బంక్ వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకులో పొరపాటున అగ్నిప్రమాదం వాటిల్లితే ఎలా స్పందించాలని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అగ్నిమాపక సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో బంక్ యజమాని బి.పేరారెడ్డి, మేనేజర్ కోటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది పి.వి.రమణ, పి.మరియదాసు, ఎబివి భాస్కరరెడ్డి, ఇ.ధర్మానాయక్, వి.రామాంజనేయులు, వెంకటేశ్వర్లు నాయక్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

11 మందికి సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర జల వనరుల మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 11 మందికి రూ.11.35 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన అందించారు. ఆరోగ్యశ్రీ జాబితాలో లేని రోగాల బారిన పడిన వారిని సిఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రామచంద్రారెడ్డి తదితరులు

జై భారత్ సత్యాగ్రహ సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మాచర్ల

బిజెపి ఆరాచక పాలనకు నిరసనగా విజయవాడలో ఈ నెల 24న జరిగే జై భారత్ సత్యగ్రహ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులను పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదానికి మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు బినామీలన్నారు. ఆదాని వ్యవహారంపై పార్లమెంట్ కమిటీ వేయడానికి కేంద్రం భయపడుతోందని విమర్శించారు. కార్యక్రమంలో జివి సత్యనారాయణ, కోటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

దుకాణదార్లతో పోలీసుల సమావేశం - సహకరించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి -పిడుగురాళ్ల



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ ఆంజనేయులు

రోడ్డుకు ఇరువైపులా దుకానాలు నిర్వహిస్తున్న చిరువ్యాపారులు, తోపుడు బండల్ల వారితో పోలీసులు మంగళవారం సమావేశం నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతిఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొంతమంది వికలాంగులు అవుతున్నారని చెప్పారు. ట్రాఫిక్ రద్దీ పట్టణంలో నిత్య సమస్యగా మారిందని, దీన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. షాపుల్లో సరుకులు అన్లోడ్ చేసుకొనుటకు రాత్రి 11 గంటల నుండి ఉదయం 8 గంటలలోపు చేసుకోవాలని చెప్పారు. అయితే భారీ వాహనాలు పట్టణంలో నుండి వెళ్లే సమయంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఏర్పడుతోందని, ఆ వాహనాలనూ నియంత్రించాలని దుకాణదార్లు కోరారు. సిఐ స్పందిస్తూ వచ్చేనెల ఒకటో తేదీ నుండి వాహనదారులు ఖలీల్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న హైవే మీద నుండి పిల్లుట్ల రోడ్డు మీదుగా పోలీస్‌స్టేషన్ ఎదురుగా వాహనాలు గుంటూరు, ఒంగోలు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. షాపు ఎదురుగా ఉన్న స్థలంలో వారికి సంబంధించిన బైకులు, వస్తువులు, సరుకులు ఇతర ఏమైనా ఉంటే తీసేయాలని కోరారు. హమాలీలు, చిరు వ్యాపారస్తులు, నామ్స్ హైవే సంస్థ వారు పట్టణంలో మూడవ లైను ఏర్పాటు చేస్తామని, మూడో లైను లోపల చిరు వ్యాపారాలు తోపుడుబండ్లు ఏర్పాటు చేసుసుకునేలా చిరు వ్యాపారస్తులకు వారిని కూడా తెలిపామని చెప్పారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లను కూడా త్వరలోనే పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రబ్బాని, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ 3వ సెమిస్టర్‌లో 'కృష్ణవేణి' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థినీ విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ఫీజులతో డిగ్రీ విద్యలో ఉత్తమ బోధనతో అత్యున్నత ఫలితాలు సాధనకు చిరునామాగా కృష్ణవేణి డిగ్రీ కళాశాల నిలుస్తోందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన బీఎస్సీ, బీకాం ద్వితీయ సంవత్సర 3వ సెమిస్టర్ ఫలితాల్లో అన్ని గ్రూపుల్లో పల్నాడు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని చెప్పారు. ఆర్.శ్రీలక్ష్మి అత్యధికంగా 750 మార్కులకు 742 మార్కులు (98.1 శాతం) సాధించి ప్రథమ స్థానంలో నిలవగా పి.పావని, ఎల్.రాకేష్ నాయక్, ఎన్.వినిత, ఎల్.అంకిరెడ్డి, 91 శాతం 96.4 శాతం వరకు మార్కులు సాధించి పల్నాడు జిల్లాలో ప్రథమ స్థానం సాధించారని అన్నారు. బిఎస్సీ, ఎంబిసిసి, ఎంసిసిఎస్, ఎంఇసిఎస్ గ్రూపుల్లోనూ అత్యుత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. ఈ మేరకు కాలేజీలో మంగళవారం విద్యార్థుల అభినందన సభ న్విహించారు. కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఆర్.కె సతీష్‌బాబు, ఎం.బాలకోటేశ్వరరావు, పీడీ ఈదర ఆదిబాబు, షేక్ సర్దార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కృష్ణవేణి విద్యార్థికి రైల్వేలో ఉద్యోగం

దక్షిణ మధ్య రైల్వేలో గుంటూరు డివిజన్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో గ్రూప్-4 ఉద్యోగం సాధించిన కృష్ణవేణి డిగ్రీ కాలేజీ విద్యార్థి జి.వెంకటేశ్వరరెడ్డిని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అభినందించారు. డిగ్రీతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్య శిక్షణిస్తున్నామని, తమవిద్యార్థులు ఐటి, ఇతర ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు.

బిజినెస్, మార్కెటింగ్ నైపుణ్యాలపై అవగాహన

ప్రజాశక్తి - అమరావతి



సదస్సులో మాట్లాడుతున్న నళిని

బిజినెస్ మరియు మార్కెటింగ్ స్కిల్స్‌పై యుప్రేసియా కో-ఆపరేటివ్ సొసైటీ బోర్డు సభ్యులు, లీడర్లకు అవగాహన సదస్సు గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రేస్ సంస్థ డైరెక్టర్ నళిని మాట్లాడుతూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లు మార్కెటింగ్ స్కిల్స్‌ను తెలుసుకుంటే వ్యాపారంలో మరింతగా రాణించొచ్చన్నారు. ఆర్థికంగా అందరూ సొంత కాళ్లపై నిలబడాలని చెప్పారు. కారం, కారం పొడి, పచ్చళ్ళు, కూరగాయల విక్రయం, టిఫిన్ సెంటర్లు, గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవసరమయ్యే ఇతర చిన్న వ్యాపారాలు ఇందుకు చక్కని మార్గమని చెప్పారు. సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నారాసి మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభ్యున్నతి సాధించడానికి కో-ఆపరేటివ్ సొసైటీ తోడ్పాటును ఇస్తుందన్నారు. సొసైటీలో ప్రస్తుతం 400 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, మరింత మంది చేరడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. సొసైటీ తరుపున ఈ ఏడాది రూ.15 లక్షల వరకు రుణాలు మంజూరు చేశామని, వీటిని ఆర్థిక పటిష్టతకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిస్టర్ డియానా, లక్ష్మణ్, మరియమ్మ, బ్యూలా, పవన్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన : ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరాలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండోరోజైన మంగళవారం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక మహిళలతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. బుగ్గ వాగు రిజర్వాయర్ ద్వారా త్వరలోనే రూ.1200 కోట్లతో గ్రామాల్లోని ప్రతి ఇంటికి కృష్ణా జలాలను అందిస్తామని చెప్పారు. గ్రామాల్లో సిసి రోడ్లు వేశామని, డ్రెయినేజీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇదిలా ఉండగా పిడుగురాళ్ల పట్టణంలోని 26 వార్డులోని బిలాల్ మసీదు వద్ద ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పిడుగురాళ్లలోని జానపాడు రోడ్డు నందు గల ఈద్గా వద్ద రంజాన్ రోజున నమాజ్ కోసం ఏర్పాటు చేశామని చెప్పారు.



ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో అన్నదానాన్ని ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం 16 రోజుల పండుగ చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మసీదుల అభివృద్ధికి రూ1.25 కోట్లు

నియోజకవర్గ పరిధిలో మసీదులు, ఈద్గాలు, షాదీఖానాల నిర్మాణ పనులకు రూ1.25 కోట్లు ఖర్చు చేశామని ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి చెప్పారు. రంజాన్ సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇచ్చే రూ.75 వేల చెక్కును ముస్లిమ్ పెద్దలకు ఆయన మంగళవారం అందజేశారు. అనంతరం ఈద్గా వద్ద రూ.33 లక్షలతో నిర్మిస్తున్న ప్రహరీ, ఇతర పనులను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మదార్‌సాహెబ్, సుభాని సాహెబ్, సులేమాన్, అబ్దుల్ జలీల్, కరీమూల్లా, మస్తాన్ పాల్గొన్నారు.

అరవిందబాబు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - నరసరావుపేట

మత సామరస్యానికి రంజాన్ ప్రతీకని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక జమీందారి ఫంక్షన్ హాల్లో ఆయన మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కుల, మతాలకు అతీతంగా అందరూ ఒక్కటే అని చెబుతూ ఇటువంటి విందులు భారతీయ సంస్కృతిలో భాగమన్నారు.





అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

విజయ ఫుడ్ ప్రొడక్ట్ ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆటోనగర్ విజయప్రికల్స్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ వద్ద రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి విజయ ఫుడ్ ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, చీమలపాడు సజ్జాదనషిన్, పీర్ జాద పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మొహియుద్దిన్ షా తాజ్ ఖాదరి హాజరయ్యారు. ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ మురుగుడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రోడక్ట్ అధినేత రాము పలు దేవాలయాలకు పచ్చళ్ళు పంపించడం తోపాటు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులను పిలిచి ఇఫ్తార్ విందు ఇవ్వడం మతసామరస్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండి ఇక్బాల్ అహ్మద్, పఠాన్ ఆలీ భాషా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



చెక్క బల్ల బండిని అందజేస్తున్న టిడిపి నాయకులు

చిరు వ్యాపారికి చెక్కబల్ల బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన చిరు వ్యాపారి షేక్ చాందినికి జీవనోపాధి కోసం చెక్కబల్ల బండిని మంగళవారం టిడిపి నాయకులు అందజేశారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో చిరు వ్యాపారికి చెక్కబల్ల బండిని అందజేసినట్లు టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి పిల్లి రమేష్, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి నల్లిపోయిన శ్రీనివాసరావు, పోకల పాములు, మకపాటి రవి, నన్నపనేని అర్జున్‌రావు, మానేపల్లి కిరణ్, టిడిపి గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను అందజేస్తున్న గంజి చిరంజీవి ,నాయకులు

ఆంజనేయ స్వామి కాలనీలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణంలోని ఆంజనేయ కాలనీలో మంగళవారం సాయంత్రం ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ఆధ్వర్యంలో మా నమ్మకం - నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. చిరంజీవి ఇంటింటికి తిరుగుతూ జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజల యొక్క మద్దతును తీసుకొని, పోస్టర్‌ను ఇంటి గోడకి , సెల్ ఫోన్‌కి యజమాని అనుమతితో అతికించారు. మద్దతు తెలిపేందుకు 8296082960 కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జంజనం వీరాస్వామి, వార్డు కన్వీనర్ ఉప్పు మహేష్, చింతక్రింది గంగాధర్, ఎం.గోవర్ధన్, వి. బుల్లి అబ్బాయి, ఎ. కోటేశ్వరావు, టి. కోటేశ్వరావు, ఎ.సుబ్బరాయుడు, ఉదయగిరి, తేలే తేజ, చింతక్రింది సాయి, ఎస్. సాయికుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ఇళ్ళ పథకం లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌సి హాలులో కలెక్టర్ ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, జిఎంసి కమిషనర్ కీర్తీ చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇళ్ళ నిర్మాణాలకు అనుకూలమైన వాతవరణం ఉన్నందున నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించేలా మున్సిపల్, పబ్లిక్‌హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లే అవుట్‌లలో బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే చేయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. తెనాలిలోని బుర్రిపాలెం, నేలపాడు లేఅవుట్‌లలో ఉన్న కొద్దిపాటి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. లేఅవుట్‌లలో నిర్మాణ సామగ్రి, ఇతర పరికరాలు రాత్రి వేళల్లో చోరీలు జరగకుండా నైట్ వాచ్‌మెన్‌లను నియమించుకోవాలన్నారు. నిర్మాణాలను ఎప్పటికప్పుడు బిల్లుల మంజూరు కోసం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తెనాలి పరిధిలో నిర్మిస్తున్న ఇళ్ళ బేస్మెంట్ ఫిల్లింగ్‌కు అవసరమైన ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా తెనాలి సబ్‌కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. జిఎంసి పరిధిలోని ఇళ్ళ బేస్మెంట్ ఫిల్లింగ్‌కు అవసరమైన గ్రావెల్ సమీప ప్రాంతాల నుంచి సరఫరా చేసేలా చూడాలని, ఆర్‌డిఒ, తహశీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సాయినాథకుమార్, ఆర్డీవో ప్రభాకరరెడ్డి, తెనాలి మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, మెప్మా పీడీ వెంకట నారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి




విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

పెద్దకోనేరు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-మంగళగిరి

నగరంలోని పెద్దకోనేరు అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పెద్ద కోనేరు అభివృద్ధి పనులను పూర్తి చేసి తీరుతామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా 2024లో దానికి కట్టుబడి పని చేస్తానని స్పష్టం చేశారు. మంత్రిగా ఉండి లోకేష్ పని చేయలేదనే ప్రజలు మంగళగిరిలో ఓడించారని అన్నారు. 2024 ఎన్నికల్లోను మంగళగిరిలో వైసిపి జెండాను ఎగరవేస్తామని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



షరీఫ్‌ను సత్కరిస్తున్న నాయకులు , సిబ్బంది

ఎన్‌జిఒ నాయకులు షరీఫ్‌కు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వాస్పత్రి సుశత హాలులో మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన షేక్ నాగుర్ షరీఫ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభకు ఎం. జ్యోతి బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ ఒకరినొకరు సహాయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలన్నారు.అనంతరం కలెక్టరేట్‌లో రెండు రోజుల పాటు జరిగిన మెడికల్ హెల్త్ చెకప్ క్యాంపులో వైద్య సేవలు అందించిన డాక్టర్ ప్రభావతిని అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, ఎస్ సతీష్ కుమార్, కోశాధికారి శ్రీధర్ రెడ్డి, నగర అధ్యక్షులు సూరి, జిజిహెచ్ ఏడి నాగేశ్వరావు, ఏఓ పూసల శ్రీనివాసరావు, ఆర్ఓ ఆఫీస్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమార్, అసోసియేషన్ నాయకులు డి సాంబశివరావు, బి. శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌ఆర్‌ఎం స్పోర్ట్స్ ఫెస్ట్

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్ :ఎపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ఈ నెల 15న ప్రారంభమైన జాతీయస్థాయి ఉద్గమ్ స్పోర్ట్స్ ఫెస్ట్ సంబరాలు సోమవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన 14 యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కాలేజీల నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. విజేతలకు సోమవారం సాయంత్రం ప్రశంసా పత్రాలతో పాటు షీల్డులను ప్రధానం చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కే అరోరా, ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌లు విజేతలకు షీల్డులను ప్రధానం చేశారు.ఈ క్రీడా సంబరాల్లో ఎస్‌ఆర్‌ఎంతో పాటు కెఎల్‌యు , విజ్ఞాన్, పిబి సిదార్థ, వివిఐటి, విట్ ఏపి, ఆర్‌విఆర్ జెసి, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు తెలంగాణకు చెందిన పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పురుషుల క్రికెట్ పోటీల్లో ఆర్‌విఆర్‌జెసి, ఎపిఎస్‌ఆర్‌ఎంలు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో కెఎల్‌యు, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీల జట్లు విజేతలుకాగా, వాలీబాల్ పోటీల్లో ఎంఐసీ ఇంజినీరింగ్ కాలేజీ, ఎస్‌ఆర్‌ఎంలు మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా మహిళల వాలీబాల్ పోటీల్లో ఎస్‌ఆర్‌ఎఈసీ విన్నర్స్ కాగా, ఎస్‌ఆర్‌ఎం జట్టు రన్నర్స్‌గా నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో ఏపీ ఎస్‌ఆర్‌ఎం, కెఎల్‌యు అన్నింటా పోటీ పడ్డాయి. పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో కెఎల్‌యు విద్యార్థులు అద్భుతమైన క్రీడా ప్రతిభను చూపారు. విజేతలకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ బహుమతులను అందజేశారు. డీన్ డాక్టర్ విష్ణుపథ్, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బలేవెరియ పాల్గొన్నారు.



క్రికెట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫిని అందజేస్తున్న వీసీ



కుటుంబరావును సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

పౌరాణిక కళాకారుడు కుటుంబరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో మంగళవారం ఎన్‌టిఆర్ నటించిన భట్టివిక్రమార్క చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణిక కళాకారుడు బోడేపూడి కుటుంబరావును శాఖమూరి నారాయణ ప్రసాద్, సోమవరపు నాగేశ్వరరావు, సిహెచ్ వెంకట శాంబశివరావు, ఫణిదపు దుర్గ, రావిపాటి ప్రసాద్ తదితరులు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జగన్, ఎం రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన వస్త్రాలను అందజేస్తున్న నక్కా ఆనంద్‌బాబు

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి-తెనాలి

రంజాన్ మాసం సందర్భంగ రూరల్ గ్రామం నందివెలుగులో ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో మంగళవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు పేదలకు కొంత బాసటగా నిలుస్తాయన్నారు. నిర్వాహకులను అభినందించారు. పేదలకు వస్త్రాలు బహూకరించారు. కార్యక్రమంలో మసీదు పెద్దలు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ సాహిత్య సంబరాలకు ఆళ్లకు ఆహ్వానం

ప్రజాశక్తి-తెనాలి

ప్రముఖ కవి, పట్టణానికి చెందిన రచయిత ఆళ్ళ నాగేశ్వరరావుకు జాతీయ సాహిత్య సంబరాలకు ఆహ్వానం అందింది. హదరాబాద్‌కు చెందిన తెలుగు సాహిత్య వేదిక, ఎస్వీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30న హైదరాబాద్ పఠాన్ చెరులోని జీహెచ్‌ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఈ సాహిత్య సంబరాలను నిర్వహిస్తున్నారు. ఈ సంబరాల్లో పాల్గొనేందుకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందుకున్నట్లు నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-పెదకాకాని

స్థానిక పెదకాకాని గ్రామంలో బుధవారం ఉదయం 6:30గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల రీత్యా విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఏఇఇ బి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదాశివ కాలనీ, అంబేద్కర్ నగర్,తోట ఏరియా, కాకాని సెంటర్‌లలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని కావున ఈ ప్రాంతాల్లోని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ఆలిండియా రాష్ట్ర పెన్షనర్ల సంఘాల సమాఖ్య కార్యదర్శి నాగరాజు

ప్రజాశక్తి-గుంటూరు

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా రాష్ట్ర పెన్షనర్ల సంఘాల సమాఖ్య కార్యదర్శి పి.నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు మహారాష్ట్రలో జరిగిన సమాఖ్య జాయింట్ కౌన్సిల్ సమావేశంలో పెన్షనర్ల సమస్యలపై తీర్మానాలు ఆమోదించి, ప్రధానమంత్రికి మెమోరాండ్రం సమర్పించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ నుండి పెన్షనర్ల సమస్యలను నాగరాజు సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. 2022 జనవరి, జులై, అలాగే 2023 జనవరి సంబంధించి డిఎ బకాయిలు చెల్లించాలని, పిఆర్సిల కోత కోసిన అదనపు క్వాంటం పెన్షన్ 3 శాతం చెల్లించాలని, పెరుగుతున్న ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదుపు చేయాలని, పెన్షనర్లను పూర్తిగా ఇన్కం ట్యాక్స్ నుండి మినహాయించాలని, రైల్వేల్లో రాయితీలు పునరుద్ధరించాలని తీర్మానాలు ఆమోదించినట్లు చెప్పారు.

నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలతో విటీచ్ ఎంఓయు

ప్రజాశక్తి-గుంటూరు



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న కళాశాల, విటీచ్ సంస్థ ప్రతినిధులు

అంతర్జాతీయ పరీక్షల శిక్షణ, అబ్రాడ్ కౌన్సిలింగ్‌లో విశేష అనుభవం ఉన్న విటీచ్ సంస్థతో నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల ఎంఓయు కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్, విటీచ్ సీఈఓ గోసాల అలెగ్జాండర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులోని కళాశాల కార్యాలయంలో ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా విటీచ్ సీఈవో అలెగ్జాండర్ గోసాల మాట్లాడుతూ అంతర్జాతీయ పరీక్షల శిక్షణలో ప్రత్యేకత కలిగిన విటీచ్ సంస్థ ఐఈఎల్‌టిఎస్, టోఫెల్, గ్రే పరీక్షలకు సమగ్ర కోచింగ్‌ను అందించడంతోపాటు కౌన్సిలింగ్ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యలు చదివేందుకు పూర్తి స్థాయిలో సహకరించేలా శిక్షణ అందిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యలు చదివేందుకు, విద్యార్థులు వారి కలలు నిజం చేసుకునేందుకు ముందస్తుగా తీసుకొనే ఈ శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పారు.కార్యక్రమంలో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ సాయిలక్ష్మి, విటీచ్ మార్కెటింగ్ హెడ్ అభిషేక్, హెచ్ఓడి పుష్పరాజ్ పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో డి.పార్మసీ విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి-గుంటూరు



కళాశాల ఛైర్మన్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ కాలేజిలోని డి.ఫార్మసీ రెండో సంవత్సరం విద్యార్థులకు తమ జూనియర్ విద్యార్థులు మంగళవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డి.ఫార్మసీ విద్యార్థులు ఈసెట్ రాసి బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ వంటి ఉన్న విద్యాకోర్సులను అభ్యసించాలని సూచించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు మాట్లాడుతూ డి.ఫార్మసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఇఎస్ఐ, సిజిహెచ్ఎస్ సంస్థలు, రిటైల్ సేల్స్ రంగాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డి.ఫార్మసీ అధ్యాపకులు కె.సాయి అనసూయ, వి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ కాలేజీ హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు



నాగప్రసాద్‌ను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు

హిందూ కాలేజి హైస్కూల్ వార్షికోత్సవం స్థానిక పాతగుంటూరు, బాలాజీనగర్‌లోని స్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల కార్యదర్శి కె.ఎస్.ఆర్. కుటుంబరావు అధ్యక్ష తన జరిగిన కార్యక్రమానికి ఇన్కం ట్యాక్స్ అధికారి వి.నాగప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చేతులమీదుగా ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, మన్నవ రాధాకృష్ణమూర్తి, పాఠశాల హెచ్ఎం ఎస్.శ్రీనివాసరావు, బ్రాంచి ఇన్‌ఛార్జి జి.గాయత్రి, పిఇటి సాయిబాబు తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

22 నాటికి రీసర్వేను 85 శాతం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ పెద్ది రోజా

నగరంలో ఈనెల 22 నాటికి రీసర్వే 85 శాతం పూర్తి చేయాలని, అందుకోసం అడ్మిన్, ప్లానింగ్ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా అన్నారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు మంగళవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సిటీ ప్లానర్, డిప్యూటీ కమిషనర్లతో కలిసి రీ సర్వే వేగవంతం, రెవెన్యూ వసూళ్ళపై ప్లానింగ్, అడ్మిన్, విఆర్ఓ, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది రోజా మాట్లాడుతూ నగరంలో 2,06,650 అసెస్మెంట్లకుగాను 1,25,754 అసెస్మెంట్లు(60.85శాతం) సర్వే పూర్తి అయ్యిందన్నారు. సచివాలయాల వారిగా తక్కువ శాతం ఉన్న అడ్మిన్, ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షించాలన్నారు. అనంతరం 5 శాతం పన్ను రాయితీ వసూళ్ళ పై సమీక్షించి నిర్దేశిత లక్ష్యాల ప్రకారం నెలాఖరుకు రూ.50 కోట్లు తప్పనిసరిగా వసూలు చేయాలన్నారు. ఇప్పటి వరకు రూ.16 కోట్లు వసూళ్లు అయ్యాయని, మిగిలిన రూ.34 కోట్లు వసూళ్ళకు తగిన కార్యాచరణతో పనిచేయాలన్నారు. గతంలో నిలిపివేసిన సూపర్ స్ట్రక్చర్ పన్నును విధించాల్సి ఉన్న భవనాలకు వెంటనే విధించాలని, చెరువు పోరంబోకు స్థలాలు, నగరంలోని రోడ్ల మార్జిన్లు, ప్రధాన ప్రాంతాల్లో ఆక్రమణలు, అభ్యంతర పోరంబోకు స్థలాల్లో లేని వాటికే విధించాలన్నారు. సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ 50 శాతంలోపు రీసర్వే జరిగిన ప్లానింగ్ కార్యదర్శులను సమీక్షించి, పని తీరు మెరుగుపరుచుకోవాలని, నిర్దేశిత లక్ష్యాన్ని అధికమిచాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, డిప్యూటీ సిటి ప్లానర్లు మూర్తి, కోటయ్య, మేనేజర్ శివన్నారాయణ, పాల్గొన్నారు.

పెదనందిపాడు సమావేశంలో పాల్గొన్న జెసి

ప్రజాశక్తి - పెదనందిపాడు



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జి రాజ కుమారి అన్నారు, మంగళవారం పెదనందిపాడు తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని ఆధ్వర్యంలో వీఆర్వోలు, మండల సర్వేయర్లు కు ఏర్పాటు చేసిన భూ రీసర్వే పై సమీక్ష, అవగాహన సదస్సులో జాయింట్ కలెక్టర్ రాజకుమారి మాట్లాడారు. ఆరు లేయర్లుగా భూ రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా రూపొందిం చారని తెలిపారు. రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. శాశ్వత భూహక్కు పత్రం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటి గురించి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్ర మంలో ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, ఏడి సర్వేయర్ ఇ రూప్లా నాయక్, డి ఐ ఓ ఎస్ సత్యనారాయణ రెడ్డి, మండల డిప్యూటీ తాసిల్దార్ షేక్ హుస్సేన్, ఆర్ ఐ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు

చెరువుల సంరక్షణకు చర్యలు : ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకృతి ప్రసాదితమైన చెరువులను మరింత ప్రజోపయోగంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. చుట్టుగుంట చెరువు చుట్టూ జరుగుతున్న పనులను స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు, స్థానిక పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మంగళవారం పరిశీలించారు. అనంతరం 25వ డివిజన్ పరిధిలోని జోసఫ్ నగర్ శివారు ప్రాంతంలో గల చెరువును సందర్శించారు. ముందుగా అక్కడి చెరువును శుభ్రపరిచి స్థానికుల ఆకాంక్షలకు అనుగుణంగా దాన్ని ఎలా తీర్చిదిద్దవచ్చో పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ గుంటూరులో చెరువులను ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అందుకు అవసరమైన సహకారం అందించేందుకు తామంతా సిద్ధమని అన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ తన నియోజక వర్గాన్ని ఆహ్లాదంతో కూడిన అభివృద్ధికి అసలు సిసలు అడ్రస్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలతో సిద్ధంగా ఉనట్లు చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు చంద్రగిరి కరుణకుమారి, అడకా పద్మావతి, అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, అందుగుల సంతోష్, బూసి రాజలత, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు.

వివాలో సిబార్ ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలి: చిన్నారుల్లో దంత సమస్యలు నిర్లక్ష్యం చేయకూడదని సిబార్ దంత వైద్యశాల డెంటో ఫేషియల్ ఆర్థోపేడిక్స్ విభాగాధిపతి డాక్టర్ రేవతి అన్నారు. నంబూరు వివా స్కూల్‌లో మంగళవారం తక్కెళ్ళపాడుకు చెందిన సిబార్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రేవతి మాట్లాడుతూ పిల్లల దంత పరిరక్షణకు తల్లిదండ్రుల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు రెండు సార్లు దంతాలను శుభ్రం చేసుకోవాలని చిన్నారులకు సూచించారు. దంతాల అపరిశుభ్రతతో వచ్చే దంత సమస్యలు, వాటి పరిణామాలను వివరించారు. ప్రతి ఆరు నెలలకు దంత పరీక్షలు చేయించు కోవాలన్నారు. శిబిరంలో వైద్యులు డాక్టర్ కల్యాణి, డాక్టర్ దేవిక, డాక్టర్ శర్వణన్, డాక్టర్ అరుణ, వివా స్కూల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కేవీస్ రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, అధ్యాపకులు పాల్గొన్నారు.



చిన్నారులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



వాలీబాల్ టోర్నమెంటుకు స్టాఫ్‌నర్స్ ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కజికిస్తాన్‌లో జరగనున్న వాలీబాల్ పోటీలకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన స్టాఫ్ నర్సు విజయ్ ఎంపిక అయ్యారు. విజయ్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మంగళవారం అభినందించారు. డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ ఎపి నుంచి పారా వాలీబాల్ క్రీడలో పాల్గొని దేశ ఖ్యాతిని విజయ్ ఇనుమడింప చేయాలనీ ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వాసుపత్రిలో విధి నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధితో పనిచేసే విజయ్ ఈరోజు పారా వాలీ బాల్ క్రీడకి భారతదేశం తరఫున ఆడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి వ్యక్తులను చూసి మరింత మంది స్ఫూర్తి పొందలన్నారు. ఈ సందర్భంగా విజయ్‌ను ఆమె శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వచ్ఛంద ప్రసాద్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న చిష్టీ, భాషా తదితరులు

అవాజ్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

రంజాన్ పండుగను పురస్కరించుకొని అవాజ్ గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో పేదలకు స్థానిక పాతగుంటూరులోని, బిఆర్ స్టేడియం వద్ద ఉన్న సిఐటియు కార్యాలయంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, జిల్లా అధ్యక్షులు ఎస్.కె.భాషా, అవాజ్ నగర నాయకులు షేక్.సలీం, జన్నత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.